


# నవభూమి వరంగల్

అనుబంధం

19 ఫిబ్రవరి,2025 బుధవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు -

# షీ టీమ్లున్నాయి..జాగ్రత్త!







**మహబూబాబాద్ ఫిబ్రవరి 18, నవభూమి:** మహిళల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారం బయ్యారం మండలంలోని జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ లో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఆర్ఎస్ఐ సునంద, బయ్యారం ఎస్ఐ కే. తిరుపతి లు సంయుక్తంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు క్రిమినల్ చట్టాలు, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్, వాట్సాప్ కాల్స్ మాట్లాడరాదని, అపరిచిత గ్రూపుల నుంచి వచ్చిన లింకులను క్లిక్ చేయరాదని హెచ్చరించారు. ఏదైనా నేరానికి గురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయాలని, మహిళలు ఆపదలో ఉన్నప్పుడు డయల్ 100 లేదా షీ టీమ్ నంబర్‌కు సంప్రదించాలని వివరించారు.ఒంటరిగా ప్రయాణించే మహిళలు తెలంగాణ ప్రభుత్వం అందించిన టి-సేఫ్ (ట్రావెల్ సేఫ్) యాప్ ఉపయోగించుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు షీ టీమ్ సహాయాన్ని కోరాలని తెలిపారు.వ్యక్తిగత ఫోటోలు, వ్యక్తిగత విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేయొద్దని హెచ్చరించారు. ఎవరైనా బ్లాక్‌మెయిల్ చేస్తే



భయపడకుండా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని, షీ టీమ్‌కు ఇచ్చే కంప్లైంట్స్ గోప్యంగా ఉంచబడతాయని వివరించారు. బాధితురాలు స్వయంగా రాలేకపోతే షీ టీమ్ సభ్యులే ఆమె వద్దకు వెళ్తారని తెలిపారు.షీ టీమ్‌ను సంప్రదించేందుకు క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 8712656935 కి సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ బాలుర, బాలికల హైస్కూల్ ఎంఈఓ %డ% హెడ్ మాస్టర్ దేవేందర్, సీనియర్ ఉపాధ్యాయులు ధనుంజయ, లావణ్య, షీ టీమ్ సభ్యులు అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్, భరోసా నుండి జయశ్రీ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

### కెసిఆర్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన

# బానోత్ శంకర్ నాయక్





**మహబూబాబాద్ నవభూమి :-** మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ . సోమవారం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . ఆయనతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



### గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా సంస్థ అధినేత నరేందర్ రెడ్డిని ఓడించండి

### తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చిన

# మహబూబాబాద్ పోలీస్ అంజయ్య

- ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో అంజయ్యకు సిల్వర్ మెడల్
- ఝూరండ్‌లో తెలంగాణ పోలీస్ ప్రతిభ చాటిన అంజయ్య
- ఐజీ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్న అంజయ్య

**మహబూబాబాద్ ఫిబ్రవరి 18, నవభూమి:** తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగానికి గౌరవం తెచ్చిన మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖకు చెందిన అంజయ్య, 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ (ఏఐపీడీఎమ్)లో ఆంటీ సబటేజ్ చెక్ - రూమ్ సర్చ్ విభాగంలో విశేష ప్రతిభ చూపించి సిల్వర్ మెడల్ అందుకున్నాడు.ఎస్పీ రామకృష్ణ (ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్) ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ప్రత్యేక శిక్షణ పొందిన అంజయ్య, ఫిబ్రవరి 10 నుంచి 15 వరకు ఝూర?ండ్ రాష్ట్రం, రాంచీలో జరిగిన పోటీల్లో తెలంగాణ రాష్ట్ర తరపున పాల్గొని అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాడు. వీవీఐపీ, వీఐపీ నివాసాల్లో హానికర వస్తువులు లేని విధంగా గదులను పరిశీలించే అంశంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు, ఝూర?ండ్ ఐజీ ఎస్.కే. సిన్హా చేతుల మీదుగా సిల్వర్ మెడల్ అందుకున్నాడు.ఈ ఘన విజయంపై మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ అంజయ్యను ప్రత్యేకంగా అభినందించారు. రిజర్వ్ డీఎస్పీ శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, అడ్మిన్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది అంజయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన అధికారులు





**కాటారం,ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల ప్రకారం కాటారం ఎంపిడిఓ, డిఆర్డిఓ,మండల పంచాయతీ అధికారి వీరస్వామి లు సందర్శించారు.వంట గది,వంట సామాన్లు, టాయిలెట్స్ లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు,సలహాలు అందజేసారు.పాఠశాల లోని విద్యార్థుల హాజరు పట్టికను,అలాగే ఉపాధ్యాయ సిబ్బంది యొక్క హాజరు పట్టికలను తనిఖీ చేశారు.ఉపాధ్యాయుల హాజరు,విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి, టీఏ,పంచాయతీ కార్యదర్శి శఖీర్ ఖాన్,ప్రిన్సిపల్ చల్ల సునిత,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీలో భారీ చేరికలు

## కాంగ్రెస్ కార్యకర్తల రాజీనామా

**మహబూబాబాద్ నవభూమి :-** మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సమావేశం లో నూతనగా ఎన్నుకోబడిన మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మహబూబాబాద్ విచ్చేసి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేసముద్రం మండలంలోని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి ఈటెల రాజేంద్ర చేతుల మీదుగా బిజెపి పార్టీలో కండువా కప్పుకొని చేరారు . తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని కార్యకర్తలకు భరోసా ని ఈటెల రాజేంద్ర అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ పొదిల్లా నరసింహారెడ్డి ఉప్పు నూతన రమేష్ కాంతి వెంకట్ రెడ్డి మడుగు వెంకట చారి వీరాచారి తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .



## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యా సంస్థ

# అధినేత నరేందర్ రెడ్డిని ఓడించండి

◆ కాటారం మండలంలో పలుప్రజాసంఘాల డిమాండ్



**కాటారం,ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రోజున కాటారంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా ప్రజాసంఘాల నాయకులు దయ్యం పోచయ్య మాట్లాడుతూ కరీంనగర్, నిజామాబాద్,మెదక్, అదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజా సంఘాలు పిలుపునిచ్చారు.నరేందర్ రెడ్డి అనే ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వ్యాప్తంగా సుమారుగా 60 విద్యా సంస్థల బ్రాంచీలను నడిపిస్తున్నాడని,అందులో చదువు కున్నటు వంటి విద్యార్థిని విద్యార్థులను ఫీజుల పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని,కేవలం తన వ్యాపార మైన విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకోవడానికి తప్ప నిరుద్యోగుల సమస్యల మీద కనీస అవగాహన లేనటువంటి వ్యక్తి నరేందర్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈయన ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే గతంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన విద్యా సంస్థల్ని అభివృద్ధి చేసుకోవడంలో దృష్టి పెట్టినట్టుగా నరేందర్ రెడ్డి కూడా ఈ సారి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ గా గెలిస్తే తన విద్యా సంస్థ ల అభివృద్ధి కోసమే పని చేస్తాడు తప్ప గ్రాడ్యుయేట్స్ గురించి కౌన్సిల్ లో ఎలాంటి ప్రస్తావన తీసుకు రాడని అన్నారు.అందు కోసం గ్రాడ్యుయేట్స్ వ్యక్తులుగా ఆలోచించి తమ ఓటు హక్కును మంచి వ్యక్తికి వేసి నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపు నిచ్చారు.అంతే కాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది కాబట్టి తన వ్యాపారమైనటు వంటి విద్యా సంస్థలను అభివృద్ధి చేసుకుంటూ ప్రైవేట్ యూనివర్సిటీలకు పర్మిషన్లు తెప్పించు కోవడం తప్ప తనకు విద్యార్థుల పట్ల గాని, నిరుద్యోగుల పట్ల గాని మానవత్వం ఉండదని, అందు కొరకే ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి వ్యతిరేకంగా గ్రాడ్యుయేట్స్ ఆలోచన చేసి మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని ప్రజా సంఘాల తరఫున విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు దయ్యం పోషయ్య,అక్కల బాపు,పీక కిరణ్,అయితే బాపు తదితరులు పాల్గొన్నారు

# లంబాడీల ఆరాధ్య దైవం-సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

◆ జాణ్ జో.చాణ్ జో.పచచ్ మాణ్జో






**మహబూబాబాద్ నవభూమి:-** సంత్ సేవాలాల్ మహారాజ్ను లంబాడీలు ఆరాధ్య దైవంగా దేవుడిగా భావించి కొలుస్తారు. ఆయన జయంతిని పండుగలా జరుపుకొంటారు. గిరిజనులకు దశదిశలను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను గిరిజన సమాజం చైతన్యం చేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాలవారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా, గుత్తి మండలం లో ఉన్న రాంజీనాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారు. జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్నమయ్యారు. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి, ఆనాడు తీవ్రంగా ఉన్న మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తీవ్రంగా కృషి చేశారు... వ్యవసాయం పశుపోషణ ప్రధాన జీవనాధారంగా మరియు బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైంది.. సేవాలాల్ మహారాజ్ బంజార సంస్కృతి పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా కృషి చేశారు... సేవాలాల్ మహారాజ్, దండి మేరామయాడీలను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ లంబాడీలు ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను కూడా జరుపుకొంటారు. అనంతపురం జిల్లా గుత్తిలోని గొల్లలదొడ్డి ప్రాంతంలో కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ గఢ్ ఉంది. సేవాలాల్ శివ పూజారుడు. ఆయన తండ్రి, తాతలు తెగ పెద్దలు, తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాల్లో పాల్గొని తమకు వివాహం కావాలని పూజలు చేస్తారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో వైద్యం అందుబాటులో లేని సందర్భంలో ఆయుర్వేద వైద్యం ఆరోగ్యం వైపు మరియు విజ్ఞానం వైపు, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, బంజారా ప్రజల సమస్యల పరిష్కారము,మత మార్పిడులను అరికట్టడం వంటివి ఉన్నాయి. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్లోని దాదాపు 11 కోట్ల బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారు. బంజారాలు రాజపుత్రుల్లాంటి వారని చరిత్ర కారుడు కల్నల్ టాడ్ పేర్కొన్నారంటే. వారెంత దృఢకాయులో అర్థం అవుతుంది. లంబాడీలు, బంజారాలు, సుగాలీలు, గ్వార్ భాయ్ అని పిలవబడుతున్న ఈ గిరిజనులు ప్రపంచవ్యాప్తంగా గోర్ బంజారాలుగా పేరుపొందారు. మధ్య యుగంలో మహమ్మద్ ఘోరీకి వ్యతిరేకంగా జాతి పుత్రుడైన పృథ్వీరాజ్ చౌహాన్ పక్షాన పోరాడిన వీరోచిత చరిత్ర బంజారాల సొంతం. దక్కన్ పీఠభూమిలో లంబాడీలు కాకతీయుల కంటే ముందే ఉన్నారని, సంచార జాతివారైనా వీరు రజాకార్లతో పోరాడారని జాటోత్ టాను. నాయక్ లాంటివారు అమరులయ్యారు... నవాబులు వారి ధైర్యసాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతోంది. బంజారాలు ఎవరికీ హాని తలపెట్టేవారు కాదని, సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీకలనీ చరిత్ర ద్వారా తెలుస్తుంది. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న లంబాడాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.

# జనగామ జైలును సందర్శించిన సౌమ్యమిశ్రా ఐపిఎస్

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి18** డైరెక్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డా: సౌమ్య మిశ్రా ఐపీఎస్ జైలును మంగళవారం సందర్శించారు.పర్యటనలో భాగంగా ఖైదీల యోగక్షేమాలు,న్యాయపరమైన సమస్యలని అడిగి తెలుసుకున్నారు.ఖైదీ లకి సరైనా వసతులు అందుతున్నాయో? లేదో? అడిగి తెలుసుకున్నారు. జైలుయొక్క సెక్యూరిటీని పరిశీలించారు.ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈసందర్భనలో డీఐజి,ప్రిజన్స్ వరంగల్ రేంజ్ సంపత్ డీసిపి,జనగామ జిల్లా .రాజమహేంద్ర నాయక్ ,జైలర్ రామకృష్ణ , జనగామ సిఐ దామోదర్రెడ్డి, సబ్జైలు సూపరింటె%శీ%డే%శీ%ట్
పి. కృష్ణకాంత్ పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్






**కాటారం,ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా మంగళవారం రోజున ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ ను ఆన్లైన్ విధానంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం మండల విద్యాధికారి శ్రీదేవి,పాఠశాల కాంప్లెక్స్ ప్రాథమిక ఉపాధ్యాయు రాలు ఉమారాణి,ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రాజబాబు లు పాల్గొన్నారు.ఈ టాలెంట్ టెస్టులో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులకు సన్మానం చేసి,వారు భవిష్యత్తులో మంచి విద్యా అవకాశాలు పొందాలని కోరారు.జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన మణిదీప్, అలేఖ్య,అభిరాం కళ్యాణ్,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాజేందర్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌ను పదోతరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ కరపత్రాలు ఆవిష్కరించిన అధికారులు

**మహబూబాబాద్ నవభూమి:-** ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ను పదో తరగతి విద్యార్థులు సతినియోగం చేసుకోవాలని ప్రతి విద్యార్థి తనకున్న టాలెంట్ న చూపాలని విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలియజేశారు, ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినికి ఉన్న టాలెంట్ను ఈ టెస్ట్ ద్వారా ప్రతి ఒక్కరికి తెలియజేసేలా గుర్తింపు సాధించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జి సి డి వో విజయలక్ష్మి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త జిల్లా నాయకులు రాకేష్ సురేష్ చందు వినయ్ తదితరులు పాల్గొన్నారు



### సిండికేట్ వ్యాపారం,బెల్ట్ దుకాణాలపై

# రాష్ట్ర డైరెక్టర్‌కు పిర్యాదు

◆ పిర్యాదు చేసిన కాటారం గ్రామ నివాసి రామిల్ల రాజబాపు

**కాటారం,ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలలో ఉన్నటు వంటి బ్రాండి షాప్ యజమానులు అందరూ సిండికేట్ గా ఏర్పడి ప్రజల రక్తాన్ని త్రాగు తున్నారని కాటారం గ్రామానికి చెందిన రామిల్ల రాజబాపు మంగళవారం రోజున రాష్ట్ర డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. కాటారం మండల కేంద్రం లోని రెండు బ్రాండి షాప్ లు ఒకే చోట నిర్వహిస్తూ చట్ట విరుద్ధంగా నడిపిస్తున్నారని,ఓ పక్క రిటైల్ అమ్మకాలు,ఓ పక్క బెల్ట్ దుకాణాలకు విక్రయాలు జోరుగా సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.వైన్ షాప్ లలో బ్రాండెడ్ బీర్లు,క్వార్టర్లు రిటైల్ కౌంటర్ లలో అమ్మకుండా ఎమ్మార్పీ కంటే అధిక మొత్తంలో బెల్ట్ షాప్ లకు అమ్ముతున్నారని,మద్యం బాటిల్ ల పై స్టిక్కరింగ్ వేసి బెల్ట్ షాప్ లకు ఎమ్మార్పీ కంటే 20/- రూపాయల నుండి 30/- రూపాయల వరకు అదనంగా తీసుకుని బెల్ట్ షాప్ లకు విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆ బెల్ట్ షాప్ లో యజమానులు ఒక్కో బాటిల్ పై 40/- రూపాయల నుండి 50/- రూపాయల వరకు,వారికి నచ్చిన రీతిలో అమ్ముతూ సామాన్య ప్రజల రక్తాన్ని త్రాగు తున్నారని పేర్కొన్నాడు.అదే రిటైల్ కౌంటర్ లో బ్రాండెడ్ మద్యం అమ్మినట్లైతే సామాన్య ప్రజలకు ఒక్కో బాటిల్ పైన 50/- నుండి 60/- రూపాయల వరకు ఆదా అవుతుందని,ఇట్టి విషయం పై జిల్లా ఎక్సైజ్ అధికారులకు, సూపరేండెంట్ కు,స్థానిక ఎక్సైజ్ సిబ్బందికి ఎన్నిసార్లు పిర్యాదు చేసిన,లిఖిత పూర్వకంగా వ్రాసి ఇచ్చిన చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదు లో పేర్కొన్నారు.గత ఆరు నెలల క్రితం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కి పలుమార్లు పిటీషన్ లు ఇచ్చిన చర్యలు తీసుకోలేదని,ఇంకా బెల్ట్ షాప్ లకు అధిక మొత్తంలో మద్యం రవాణా చేస్తున్నారని,కిరాణా దుకాణాలలో కూడా బెల్ట్ షాప్ లకు అనుమతి ఇచ్చి సొమ్ము చేసు కుంటున్నారని,ముందు కిరాణా సామాన్లు లోపల మద్యం దందా కు అనుమతి ఇస్తున్నారని రాష్ట్ర డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు రామిల్ల రాజబాపు తెలిపాడు.కావున మద్యం దుకాణాల సిండికేట్ వ్యాపారాల పై విజిలెన్స్ విచారణ చేపట్టి,సామాన్యులకు రిటైల్ కౌంటర్ లలో బ్రాండెడ్ మద్యం అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని, కాటారం మండల కేంద్రం లోని రెండు మద్యం షాప్ లు ఒకే చోట నిర్వహించకుండా వేరువేరు ప్రాంతాలలో అమ్మే విధంగా చర్యలు తీసు కోవాలని,సామాన్యులకు బ్రాండెడ్ మద్యం అమ్మకుండా బెల్ట్ దుకాణాలకు కొనుక్కునే విధంగా దగ్గరుండి తతంగాన్ని నడిపిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు కాటారం గ్రామానికి చెందిన రామిల్ల రాజబాపు ఒక ప్రకటనలో తెలియజేసాడు.



### వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా

# కార్యచరణ రూపొందించాలి

◆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**మహబూబాబాద్ ఫిబ్రవరి 18, నవభూమి:** రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్‌కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన వంటి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళికా బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు,వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు

## ట్రాక్టర్ డ్రైవర్లకు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ హెచ్చరిక



**కాటారం,ఫిబ్రవరి 18 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని ట్రాక్టరు ఓనర్ లు,డ్రైవరు అసోషియేషన్ సభ్యులకు ఉన్నత అధికారుల ఉత్తర్వుల మేరకు కాటారం పోలీస్ వారు హెచ్చరికలు జారీ చేశారు.డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్,రేడియం స్థిక్కరింగ్,మద్యం తాగి వాహనం నడపడం,నెంబర్ ప్లేటు లేకున్నా ట్రాక్టర్ నడుపడం,మైనర్ డ్రైవింగ్,వాహన వెనకాల రేడియం స్టిక్కర్ లేకున్నా కూడా చట్టా రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పైన తెలిపినటువంటి నిబంధనలు పాటించకుండా ట్రాక్టర్ నడిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకో బడునని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఒక ప్రకటనలో తెలియజేసాడు.

# క్రికెట్ క్రీడల వల్ల యువతలో ఐక్యమత్యం క్రీడా స్ఫూర్తి పెరుగుతుంది- పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 18 (నవభూమి):** రాయపర్తి మండలం మైలారం గ్రామం మెయిన్ రోడ్డు ఎస్సార్ పెట్రోల్ పంపు ఎదురుగా స్థానిక యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను పరిశీలించిన.ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం వల్ల యువతలో ఐక్యమత్యం మరియు క్రీడా స్ఫూర్తి పెరుగుతుంది రాబోయే ఉద్యోగాలకు ఫిట్నెస్ కూడా పెరుగుతుందని తెలియజేశారు .ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మేనేజ్మెంట్ కమిటీ, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ రైల్వే గేటు మూసివేత

**మహబూబాబాద్ ఫిబ్రవరి 18,నవభూమి:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ క్వార్టర్స్ వద్ద ఉన్న రైల్వే గేటును రైల్వే మూడో లైన్ నిర్మాణ పనుల భాగంగా మూసివేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎల్సీ 80 (ఏ క్యాబిన్) రైల్వే గేటు మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం ఉదయం 5 గంటల వరకు పనులు జరుగనున్నాయి. ఈ సమయంలో ప్రజలు, వాహనదారులు ఇతర మార్గాల నుంచి రాకపోకలు సాగించాలని అధికారులు సూచించారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్
- పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ - 1994పై ఓరియెంటేషన్ సదస్సు
- భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు




**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 18** లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకమని భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.మంగళవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళా,శిశు, వయో వృద్ధులు,దివ్యాంగుల శాఖ (మహిళా శక్తి - సామర్థ్య, మహిళా సాధికారత కేంద్ర%శీ)%(డీహెచ్ఇడబ్ల్యు)వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా డీసీపీ రాజమహేంద్ర నాయక్తో కలిసి జిల్లా కలెక్టర్ పీసీ, పీఎన్డీటీ, యాక్ట్1994పై ఐసీడీఎస్ సూపర్వైజర్,అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలకు ఓరియెంటేషన్ సదస్సును నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో పీసీ, పీఎన్డీటీ యాక్ట్ 1994ను సరిగ్గా అమలు చేయాలని,. పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రకారం భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఈచట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి (3) సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000జరిమానా విధించడం జరుగు తుందన్నారు. అలాగే ఈచర్యల పట్ల ప్రోత్సహించి సహకరించిన వారికి (5) ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధించడం జరుగుతుందని వివరించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు లింగ నిష్పత్తిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో, స్కానింగ్ సెంటర్లలో ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి ఈ చట్టంపై ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కల్పించాలన్నారు.అదే విధంగా పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు ప్రతి ఆసుపత్రిని, జిల్లాలోని మొత్తం 21 స్కానింగ్ సెంటర్లను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా ఈచట్టాన్ని అతిక్రమిస్తే చట్ట పరమైన (ఐపీసీ ప్రకారం కూడా) కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతకుముందు పీసీ, పీఎన్డీటీ యాక్ట్ 1994పై అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్తో అవగాహన కల్పించారు.అనంతరం జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు, భ్రూణ హత్యలు చేసే వారి గురించి ఫిర్యాదు చేయడానికి మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181,అలాగే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబరులో సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా సమాచారాన్ని సీల్డ్ కవర్ ద్వారా పోలీసు అధికారులకు, ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుడి పేరును బయటకు రానివ్వమన్నారు. ఎలాంటి భయాలకు గురికావొద్దని, ఈ విషయమై సమాచారం ఇచ్చిన వారికి రూ.10 వేల నజరానా ఇస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఎంహెచ్ఓ మల్లికార్జున్ రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీదేవి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ హెచ్. శారద, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, సీడీపీఓలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# పండుగవోలె..

**వరంగల్ (నవభూమి):** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అపర భగీరథుడు, హరితహారం సృష్టికర్త కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పండుగలా నిర్వహించారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చిన కేసీఆర్‌కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు పబ్బతి పట్టారు. ఊరూరా కేక్‌లు కట్ చేయడంతో పాటు హరితహారం స్ఫూర్తితో వృక్షార్చనలో పాల్గొని మొక్కలు నాటి సెల్ఫీలు దిగారు. కేసీఆర్ విగ్రహం, చిత్రపటాలు, ఫ్లెక్సీలకు పూలు, పాలతో అభిషేకం చేశారు. నిండు నూరేళు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు, హెూమాలు చేశారు. అలాగే దవాఖానలు, బస్టాండ్లు, వృద్ధ, అనాథాశ్రమాలు, పాఠశాలల్లో పండ్లు, స్వీట్లు పంచి అన్నదానం, రక్తదానం చేశారు. పంట పొలాల్లో సంబురాలు జరుపుకొన్నారు. 'కేసీఆర్ సారే కావాలి.. మళ్లీ కారే రావాలి' అంటూ ఫ్లెక్సీలు ప్రదర్శించి అభిమానం చాటుకున్నారు.జనగామ జిల్లా దేవరుప్పుల, పాలకుర్తి, వర్ధన్నపేట మండల కేంద్రాల్లో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. దేవరుప్పులలో మొక్కలు నాటడంతో పాటు కార్యకర్తలకు హెల్మెట్లు పంపిణీ చేసి బైక్ ర్యాలీ చేపట్టారు. పదేళ్లు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాజీపేట చౌరస్తాలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ హాజరయ్యారు. రాష్ట్ర సాధకుడు కేసీఆర్ అని, తెలంగాణతో ఆయనది పేగుబంధమని అన్నారు. వరంగల్ పోచమ్మమైదాన్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. 72 కిలోల కేక్ కట్ చేయడంతో పాటు కేసీఆర్ భారీ కటౌట్‌కు పూలు, పాలతో అభిషేకం చేశారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, ఆనాడు మరింత ఘనంగా వేడుకలను జరుపుకొందామన్నారు.ములుగు జిల్లా మల్లంపల్లి మండలంలోని భాగ్యతండాలో జరిగిన వేడుకలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. కల్యాణలక్ష్మి పథకానికి స్ఫూర్తిగా నిలిచిన కీమానాయక్, కుమార్తె కల్పన దంపతులకు కొత్త బట్టలు అందజేయడంతో పాటు గ్రామంలోని మహిళలందరికీ చీరెలు పంపిణీ చేశారు. కేసీఆర్ పేరును తుడిచివేయడం ఎవరి తరం కాదన్నారు. ఆత్మకూరు మండలకేంద్రంలో చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ప్రజలు కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయారని, మళ్లీ కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారన్నారు. శాయంపేటలో జరిగిన వేడుకలకు గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణయుగమని, రాష్ట్ర ప్రజలకు ఆయనే శ్రీరామ రక్ష అన్నా రు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు కేసముద్రంలో బానోత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు. సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని, కొత్త జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేశారన్నారు.



## ప్రతి విద్యార్థి పదిలో పదికి పది సాధించాలి

### జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి18** విద్యార్థులు 10వతరగతిలో పదికి పది సాధించి ప్రతిభ చూపాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి జఫర్ గడ్ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనంచేశారు. భోజనంపై వారి అభిప్రాయాలను ఆడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున శ్రద్ధగా చదువుకోవాలని సమయాన్ని వృధాచేయరాదని తెలిపారు. పరీక్షలు మన ప్రతిభను పట్టం కట్టేవని భయాందోళన తగదని భరోసా ఇచ్చారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలన్నారు. విద్యపై ఆసక్తి పెంచుకోవాలన్నారు.ఉన్నత విద్యకు ఇప్పటి నుండే మార్గనిర్ధేశనం చేసుకోవాలని,ప్రణాళికతో విద్య నభ్యసిస్తూ అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు.సందేహాలుంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు.అంతకుముందు వంటగది ని సందర్శించి గుడ్లు,కూరగాయలను పరిశీలిస్తూ, నాణ్యమైనవి తెప్పించాలన్నారు.వంట గదిని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచిస్తూ, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్, ఎంపీడీఓ, గురుకులం అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మహాముత్తారం రావాలని ప్రజల విజ్ఞప్తి



**మహాముత్తారం ఫిబ్రవరి18 నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన తెలంగాణ రాష్ట్ర మంత్రి, స్థానిక శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మహాముత్తారం మండలం రావడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట, పెట్టిన పేరు. అలాంటిది గడిచిన అసెంబ్లీ ఎలక్షన్లలో రావలసిన మెజార్టీ ఓట్ల కంటే తక్కువ ఓట్లు ఫోల్ అయ్యాయని అందుకు కారణం పార్టీకి నాయకత్వం వహించే నాయకుల లోపమేనని అందువలనే మంత్రి శ్రీధర్ బాబు మహాముత్తారం రావడంలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. మొన్న మంథనిలో జరిగిన పట్ట భద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మహాముత్తారం మండలం నుండి పట్టభద్రులను తీసుకెళ్లి ఇబ్బందులకు గురిచేసినట్లు వాళు శ్రీధర్ బాబు పిఏకు తెలియజేశారు. మహాముత్తారం మండలంలో చేయవలసిన పనులకు స్వీకరించవలసిన వినతి పత్రాలకు మోక్షం కలిగేది ఎన్నడని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంతానికి అనేక అభివృద్ధి పనులు చేశాడని వారి కుటుంబం అంటే ఈ ప్రాంత ప్రజలకు ఎనలేని గౌరవం ఉంటుందని పార్టీ కార్యకర్తలు తెలియజేస్తున్నారు. మహాముత్తారంలో కొంతమంది నాయకులు పార్టీకి నాయకత్వం వహించి మంత్రి శ్రీధర్ బాబుకు మరియు కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మహాముత్తారం మండలం పట్ల దృష్టి పెట్టాలని, మండల పార్టీ నాయకత్వాన్ని మార్చాలని, మండలంలో అభివృద్ధి పనులు చేయడానికి రావాలని ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

### ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు

# కట్టుదిట్టంగా అమలు చేయాలి




**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 18** ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టు దిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాలపై అన్నిజిల్లాలోని కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు)పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈవీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.తాగునీటి సరఫరా,రబీ పంటలకు సాగు నీరు, విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసాపథకాల అమలుపై ముఖ్యకార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలుసూచనలను జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్రప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్15వేల 623 మెగా వాట్లు కాగా ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల ఎక్కువ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ తెలిపారు.సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ తెలిపారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని,డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆపరిస్థితి రాకుండా చూసు కోవాలని అన్నారు.మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం,ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సిఎస్ అన్నారు.రైతు భరోసా విషయంలో వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63శాతం పట్టాదారులు సహాయం పొందారన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయెతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్లో అందించామన్నారు. రైతు భరోసా పోర్టర్లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకుఆమండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారిపరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటుచేయాలని ఆన్నారు.రైతుల నుంచి వచ్చే ప్రతిఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ తెలిపారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాల్లో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పిఎసిఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.యాసంగి సాగు నీటి సరఫరా గురించి ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని,ప్రతినీటి చుక్కను వినియోగించు కోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు తాగునీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటి పారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు.మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయాలని,గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టా లన్నారు అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.రేషన్ కార్డులపై ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు, మీ-సేవా కేంద్రాలద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొక సారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసు కోవాల్సిన అవసరం లేదని, ఆదిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడిరంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాల్లో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల తనిఖీల్లో ఎదురయ్యే అనుభవాలపై నివేదిక అందించాలని సిఎస్ తెలిపారు.ఈవీసీలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జిల్లాలో వ్యవసాయ తాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రైతు భరోసా పథకం కింద ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలిస్థా మన్నారు.ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించేవిధంగా చర్యలుతీసుకుంటున్నా%శీ% ఆని తెలిపారు.వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు కార్యాచరణరూపొందిస్తున్నామనితెలిపారుజిల్లాలో మొత్తం33బీసీసంక్షేమ పాఠశాలలు 12 కేజీబీవీలు, 21 ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో8వ9వ10వ తరగతుల విద్యార్థులతో కమిటీలు వేశామన్నారు. ఆహారం విషయంలో వడ్డించే ముందు రుచి చూసి విద్యార్థులకు అందిస్తున్నామని,నిత్యంఅన్ని రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి,ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామన్నారు. డైట్ ఛార్జీలు పెరగడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందుతుందని,ఎక్కడా కూడా ఎలాంటి పొరపాట్లు జరిగినా సహించేది లేదని స్పష్టం చేశామన్నారు. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో బాలికలకు గుడ్ టచ్ -బ్యాడ్ టచ్, అలాగే పలు చట్టాల మీద అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ సీఎస్ కు వివరించారు.ఈవీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. తాగు, సాగు నీటి సరఫరాకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని, సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతిరోజూ తాగు, సాగు నీటి సరఫరా వివరాల నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఏఓ రామారావు నాయక్, డీఎం సిఎస్ హాతిరాం,మిషన్ భగీరథ ఈఈ శ్రీకాంత్, విద్యుత్ ఎస్ఈ వేణుమాధవ్, మండలాల ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.